విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 19, ఫిబ్రవరి 2023

వైవి రావు మృతి ఏఐటీయూసీకి తీరని లోటు

విశాలాంధ్ర – డోన్ : ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏఐటీసీ వర్కింగ్ కమిటీ సభ్యులు వైవిరావు గుండెపోటుతో మరణించడం బాధాకరమని, ఏఐటియుసికి తీరని లోటని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్‌బాబు అన్నారు. శనివారం స్థానిక నక్కి రామన్న భవన్‌లో వైవి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైవి రావు విద్యార్థి దశ నుండే ఏఐఎస్ఎఫ్ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని అనంతరం ఆర్టీసీఎంప్లాయిస్ యూనియన్ లో కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి అనేక సమస్యల పైన నిరంతరం పోరాటాలు నిర్వహించారన్నారు.చివరివరకు తాను నమ్ముకున్న సిద్ధాంతం కొరకు పాటుపడ్డారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.లక్ష్మీనారాయణ,ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గం అధ్యక్షులు పుల్లయ్య, ఆటో వర్కర్ సీనియర్ జిల్లా నాయకులు అన్వర్, వెంకటేష్ గౌడ్, సీపీఐ డోన్ మండల కార్యదర్శి ఎస్.పులిశేఖర్, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు భాస్కర్, కృష్ణ,అంగన్వాడి వర్కర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణమ్మ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నందికొట్కూరు : కార్మిక ఉద్యమ నేత ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు .కామ్రేడ్ వై.వి రావు గుండెపోటుతో మృతి చెందడం కార్మిక ఉద్యమాలకు తీరని లోటని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రమేష్ బాబు అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని,చింతిస్తూ శనివారం నందికొట్కూరు ఆర్టీసీ ఇయు డిపో కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలతో సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ జయన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, జీవి రమణారెడ్డి గఫార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర – జూపాడు బంగ్లా : మండలంలోని నీలిపల్లె పేటలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన డ్రైవర్ నాగేశ్వరావు కుటుంబానికి తక్షణమే 50లక్షలు ప్రభుత్వం ప్రకటించాలని కరెంటు తీగలు ఇంటిపై కిందికి వేలాడుతూ ఉండడం వల్ల ఈ ఘటన జరిగిందని, దీనికి బాధ్యులైన వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన డ్రైవర్ నాగేశ్వరరావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు అన్నారు. నాగేశ్వరావు విద్యుత్ అధికారులకు అనేకసార్లు మొరపెట్టుకున్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారన్నారు. విద్యుత్ షాక్‌తో అనేకమంది మృతి చెందుతున్న అధికారులు నిర్లక్ష్య ంగా ఉంటూ చూసి చూడనట్టుగా ఉన్నారని వారు అన్నారు. విద్యుత్ తీగలు మిద్దె పైన కిందకు వేలాడుతూ ఉన్న కూడా అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వహిస్తున్నారని వారు ప్రశ్నించారు. తక్షణమే విద్యుత్ అధికారులు దీనికి బాధ్యత వహించి ప్రభుత్వం నుంచి ఆ కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే అధికార స్పందించి విద్యుత్తు వైర్లను గృహాలు లేని ప్రాంతానికి మార్చాలని వారు డిమాండ్ చేశారు . లేనిపక్షంలో కాలనీ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు .ఈ విషయంపై సీపీఐ పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నరసింహ, రాజు, బాషా పాల్గొన్నారు.

చౌడేశ్వరి అమ్మవారికి విరాళం

విశాలాంధ్ర-బనగానపల్లి : మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన చౌడేశ్వరి మాతా ఆలయ అభివృద్ధి కొరకు కోవెలకుంట్ల మండలం జోలదారాశి వాస్తవ్యులు సింగారెడ్డి సుదర్శన్ రెడ్డి ఆలయ కార్య నిర్వహణ అధికారి 25000 (ఇరవై ఐదు వేల రూపాయలు)నగదును అందించారు.

శివనామస్మరణతో యాగంటి శైవక్షేత్రాలు

విశాలాంధ్ర-బనగానపల్లె : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బనగానపల్లె మండలంలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ఓం నమ:శివాయా అంటూ శివనామస్మరణతో శైవక్షేత్రాలు,శివాలయాలు మార్మోగాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయాలకు తరలి వచ్చి లయకారకుడైన శివున్ని దర్శించుకుని, హర హర మహాదేవ శంభో శంకరా అంటూ ఆ దేవదేవుడిని పూజించారు. మహాశివరాత్రిని పురస్క రించుకుని శనివారం భక్తులు నిష్టగా ఉపవాసం దీక్ష పాటించారు. రాత్రంతా జాగారం చేస్తూ శివుడిని స్మరించుకోనున్నారు. మరోవైపు బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి ఉమా మహేశ్వర స్వామి దేవస్తానం ఆలయం భక్తజన సంద్రంగ మారింది. తెల్లవారుజాము నుంచే విగ్రహరూపాన వెలసిన ఉమామహేశ్వర స్వామి ఆది దంపతులను దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లు కట్టారు. శంభో శంకరా అంటూ మహాశివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. శివనామ స్మరణతో యాగంటి ఆలయం మారుమ్రోగింది. అటు పెద్ద కొనేరులో భక్తులు పుణ్య స్నానాలు చేసి పరమశివుడిని దర్శించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని యాగంటి క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ప్రత్యేక అధికారి హరి చంద్రారెడ్డిలు ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో భక్తుల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ భక్తులు క్యూ లైన్ ద్వారా వేగవంతంగా స్వామి దర్శనం చేసుకుని వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తుల సౌకర్యం కోసం ఇప్పటికే ఆలయమంతటా షామీయానాలు వేశారు. అదే సమయంలో క్షేత్రానికి వచ్చే భక్తులకు భద్రతాపరంగా బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో బనగానపల్లె ఎస్సై రామిరెడ్డి, అవుకు ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, నందివర్గం ఎస్సై రామాంజ నేయరెడ్డి, పెద్ద ఎత్తున పోలీసు భద్రత చర్యలు చేపట్టారు. శివరాత్రి జాగరణసందర్భంగా రాత్రంతా జాగరణ చేసే భక్తుల కోసం రేలారే రేలా ప్రదర్శన, పౌరాణిక నాటకాలు ప్రదర్శించేలా ఆలయ పాలకమండలి చేపట్టింది.

కార్మికుల కడుపు కొడుతున్న మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర – నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని కార్మికులు రేకుల షెడ్లు వేసుకుని జీవనం సాగిస్తున్న వాటిని స్థానిక మున్సిపల్ అధికారులు కూల్చివేయడంతో కార్మికులు రోడ్డున పడడం జరిగిందని సీపీఐ ఎంఎల్ జిల్లా నాయకులు నరసింహులు అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని శివశంకర్ టాకీస్ దగ్గర ఉన్న పాండురంగ స్వామి గుడి ఎదురుగా స్మశానం పక్కల గత 15సంవత్సరాల నుండి చిన్నపాటి బంకులు చిన్నపాటి షెడ్లు వేసుకొని మోటర్ బైక్ రిపేర్లు ఆటో గ్యాస్ ట్రాక్టరు మెకానిక్ పనులు చేస్తూ 40మంది కార్మికులు జీవిస్తున్నారు. వారు గత మేజర్ గ్రామ పంచాయతీ నుండి నేటి వరకు మున్సిపల్ అధికారులకు పన్నులు చెల్లిస్తూ అక్కడే ఉంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. వీరు ఉన్న ప్రాంతంలో మున్సిపల్ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా జెసిబితో వచ్చి బంకులను షెడ్లను తొలగించి నష్టం కలిగించారన్నారు. మీరు ఇక్కడ ఉండ దానికి వీలు లేదని హుకుం జారీ చేయడంతో వీరికి జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి బైకు ట్రాక్టర్ ఆటో వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నష్టాన్ని పరిశీ లించడం జరిగిందని గత 15సంవత్సరాల నుండి జీవిస్తున్న కార్మికుల పట్ల మున్సిపల్ అధికారులు తీరు చూస్తుంటే ప్రజాస్వామ్యాన్ని కూని చేసేలా ఉందన్నారు. పట్టణంలో అనేక విలువైన ప్రభుత్వ స్థలాలను ఆక్రమించు కొని భారీ కట్టడాలు కట్టిన వారి జోలికి పోకుండా కడుపులో పేగులు లేని కార్మికులు జీవిస్తున్న స్థలాలను ఆక్రమించుకొని బడాబాబులకు అప్పచెప్పే కుట్రలో భాగంగా ఈ స్థలాలను కూల్చడం జరిగిందన్నారు. కావున వీరి స్థలాలను కార్మికులకు వదిలి వారికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వ ఉన్నతాధికారులను కోరడమైనదన్నారు. లేనిపక్షంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సర్వేశ్వరుడు తిమ్మన్న రాజు షబ్బీర్ షేక్షావలి వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణ మున్సిపల్ చైర్మన్ జన్మదిన దినోత్సవ వేడుకలు శనివారం తన నివాసంలో కార్యకర్తలు తన స్నేహితుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ కార్యదర్శి షేక్ గుల్జర్ అహ్మద్, వైసీపీ కార్యకర్తలు,చిన్ననాటి స్నేహితులు కేక్ కటింగ్ చేసి దంపతులను పూలమాలతో శాలువాలతో కప్పి శుభాకాంక్షలు తెలిపి సత్కరించడం జరిగింది. ఈ వేడుకలలో కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్‌కుమార్, నంద్యాల జిల్లా షాప్ కోఆర్డినేటర్ స్వామి దాసు, రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ దంపతులు ప్రశాంతి, రామకృష్ణ, కౌన్సిలర్లు, స్నేహితులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అహోబిలంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల శ్రమదానం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్య క్షేత్రమైన అహోబిలంలో ఈనెల 26 నుండి జరగనున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 45మంది ఎన్ఎస్.ఎస్ విద్యార్థులు సమన్వయకర్త డా.గంగన్న ఆధ్వర్యంలో వారం రోజులపాటు (18 నుండి 24 వరకు) శ్రమదాన కార్యక్రమం చేయడానికి శనివారం అహోబిలం చేరుకున్నారు. డా. గంగన్న మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి అహోబిలం లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలుగకుండా శ్రమదానం చేస్తున్నా మన్నారు. ఈ సంవత్సరం కూడా శ్రమదానం చేయడానికి వచ్చామన్నారు. అహోబిలం మఠం వారు సూచించిన విధంగా ఎగువ, దిగువ అహో బిలం ఆలయ ప్రాంగణాలలో, కోనేరు ప్రాంగణంలో పరిసరాలు శుభ్రం చేసి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తామ న్నారు. ఇక్కడ సేవ చేయడం విద్యార్థులకు, తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

యాగంటిలో మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర – బనగానపల్లి : బనగానపల్లె మండలం టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పాతపాడు సచివాలయం యాగంటి పుణ్య క్షేత్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. వైద్య శిబిరం నందు యాగంటికి చేరుకున్న భక్తులు అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. ఈ వైద్య శిభరంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ శంకరుడు, ఎంపిహెచ్ఈవో, వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ రత్నాచారి, విజయ లక్ష్మి,నాగలక్ష్మి, గ్రేసమ్మ రాణి పాల్గొన్నారు.

క్రీడల పై ఆసక్తిని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : క్రీడల పై ప్రజలు ఆసక్తిని పెంచుకోవాలని బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. మండలంలోని పెట్టి కోట-నాయునిపల్లి గ్రామాల మధ్య వెలిసిన శ్రీ గుండు మల్లేశ్వర స్వామి ఆలయ పరిధిలో ఆలయ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ఏర్పాటు చేశారు. జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డిలతో కలిసి రాష్ట్రస్థాయి కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ఎమ్మెల్యే శనివారం ప్రారంభిం చారు. ఎమ్మెల్యే కాటసాని ,ఇతర నాయకులు గుండు మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడల పై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. క్రీడాకారులు ఆటల పోటీలలో క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఆటల పోటీల వలన శారీరక మానసిక ఆరోగ్యం చేకూరుతుందని తెలిపారు. పోటీలలో పాల్గొనడానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులు వాదోపవాదాలకు తావు లేకుండా నిర్వాహకులు సూచనలను పాటించాలని తెలిపారు. సీనియర్ నాయకులు కీర్తిశేషులు ఎరబోతుల వెంకటరెడ్డి ఆశీస్సులతో ఆయన చూపిన బాటలో ఎర్రబోతుల బ్రదర్స్ ప్రతి సంవత్సరం మహాశివరాత్రిని పురస్కరించుకొని అట్టహాసంగా క్రీడలు నిర్వహించడం ఆనందం కలిగిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలోసర్పంచులు రాజారెడ్డి, గురువిరెడ్డి, పుల్లన్న, లాయర్ మహేశ్వర్ రెడ్డి నాయకులు పేరం సత్యనారాయణ రెడ్డి,శివారెడ్డి, కొండారెడ్డి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

అడవికి నిప్పు పెడితే కఠిన శిక్ష

విశాలాంధ్ర – చాగలమర్రి : నల్లమల అటవీ ప్రాంతంలో అక్రమంగా ప్రవేశించి నిప్పు పెడితే చట్ట ప్రకారం కఠిన శిక్ష తప్పదని చాగలమర్రి మండల అటవీ శాఖ అధికారి కిషోర్ కుమార్ హెచ్చరించారు. శనివారం చాగలమర్రి మండలంలోని చింతలచెరువు గ్రామ సమీపంలో నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన అత్యంత పవిత్ర క్షేత్రమైన భైరవ గుండాలలో అటవీ సంపదవన్యప్రాణుల పరిరక్షణకు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించి ప్రజలకు కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎఫ్ఓ వినీత్ కుమార్, రుద్రవరం రేంజర్ శ్రీపతినాయుడుల ఆదేశాల మేరకు అటవీ సంపాదనను, వన్యప్రాణులను కాపాడుటకు గ్రామ గ్రామాన విస్తృతముగా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన వివరించారు. అడవికి నిప్పు పెట్టడం వలన అడవిలోని చెట్లు కాలిపోవడమే కాక వన్యప్రాణులకు ముప్పుకలుగుతుందన్నారు అడవులను కాపాడుట ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఎవరైనా అడవిలోనికి అక్రమంగా ప్రవేశించి అడవి జంతువులను హాని కలిగించిన అడవి జంతువులను చంపిన కఠిన శిక్ష విధిస్తారన్నారు.ఉచ్చులు వలలు అడవిలో ఎక్కడ వేసిన వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం శిక్ష అర్హులని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఎర్రచందనం చెట్లు మన జాతీయ సంపద అన్ని వాటిని కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. ఎవరైనా చెట్లను అక్రమంగా నరికితే అటవీ ప్రకారం మూడు నెలల నుండి ఒక సంవత్సరం వరకు జైలు శిక్షతో పాటు పదివేల రూపాయలు జరిమానా విధిస్తారన్నారు. అక్రమంగా ఎర్రచందనం తరలించే వాహనాలను సిజ్ చేసి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఓ నాగేష్, ప్రొటెక్షన్ వాచర్లు నరసింహ, రాముడు, నర్సయ్యలు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు... పట్టించుకోని తెలుగు గంగా అధికారులు



విశాలాంధ్ర – పాములపాడు : మండల పరిధిలోని భానుమకుల కొత్త రామాపురం గ్రామాల మధ్య తెలుగు గంగకు సంబంధించిన భూములు అక్రమంగా త్రవ్వకాలు జరిపి మట్టిని తరలిస్తుంటే తెలుగు గంగ అధికారులు చూసి చూడనట్టు ఉన్నారని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ తెలిపారు, శనివారం ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు మరియు గ్రామస్తులుతో కలిసి మట్టి త్రొవ్వకాల క్వారీలను పరిశీలించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో దివంగత ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1984లో తెలుగు గంగను అప్పటి మద్రాసు కు నీరు అందించేందుకు ప్రారంభించారు అందులో భాగంగా వెలుగోడు రిజర్వాయర్ ఏర్పాటు చేసేందుకు మట్టి అవసరం ఉండగా భానుముక్కల, కొత్త రామాపురం రైతులతో అప్పటి అధికారులు మాట్లాడి కొంత పొలాన్ని రైతుల నుండి సేకరించి పొలంలో మట్టిని వెలుగోడు రిజర్వాయర్ కరకట్ట ఏర్పాటు చేశారు రైతులకు తక్కువ నష్టపరిహారమే అందివ్వడం జరిగింది ఇంకా కొంతమందికి ఇప్పటికీ నష్టపరిహారం అందకపోవడంతో వారు కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు, కొంత భూమి మిగలడంతో అప్పటినుండి తెలుగంగ శాఖ ఆధీనంలో ఉంది ఆ భూమి ఇప్పుడు కొందరు అక్రమార్కులు మట్టిని అక్రమంగా తవ్వి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు అయితే దానికి సంబంధించిన తెలుగు గంగా అధికారులు విషయం తెలిసిన చూసి చూడనట్టు ఉన్నారని అందుకు వారికి ముడుపులు మడుతున్నాయని వారు ఆరోపించారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు అక్రమ మట్టి త్రవ్వకాలను ఆపాలని లేనిపక్షంలో ఉద్యమం చేపడతామని తెలిపారు, మీరు వెంట రైతులు స్వామి రెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమోహన్ ఏపీ రైతు సంఘం నాయకులు ఉన్నారు.

వైభవంగా శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా గ్రామాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శైవ క్షేత్రాలకు భక్తులు శనివారం పోటెత్తారు. మహిళలు, భక్తులు, ప్రజలు భారీగా తరలి రావడంతో శివాలయాలు కలకలలాడాయి. ఆలయాల యందు ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెట్టికోటగ్రామ సమీపంలోని గుండు మల్లేశ్వర స్వామి ఆలయంలో బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. బందార్ల పల్లి సమీపంలోని నేలబిలం మల్లేశ్వర స్వామి,పెట్టికోట గ్రామ సమీపంలోని కాచూడి విశ్వేశ్వర ఆలయం,తుమ్మల పెంట గ్రామ సమీపంలోని లోక్కిగుండం విశ్వేశ్వర ఆలయం, కొలిమిగుండ్ల లలిత సుందరేశ్వర దేవాలయం,చింతలయపల్లి,అబ్దుల్లాపురం,ఇటిక్యాల,బెలుము,ఎర్రగుడి, కనకాద్రిపల్లి తదితర గ్రామాల్లోని శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పలు ఆలయాల యందు విచ్చేసిన భక్తులకు అన్నదానం గావించారు.

విశాలాంధ్ర – ఉయ్యాలవాడ : మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో వెలిసిన శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి భక్తులు ఆలయాలకు చేరుకొని పూజలు నిర్వహించారు. మండలంలోని ఉయ్యాలవాడ, ఇంజెడు, ఆర్.జంబులదిన్నె, సుద్దమల్ల గ్రామా ల్లోని అభయాంజనేయ స్వామి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహ కంబగిరి స్వామి ఆలయాల్లో శని త్రయోదశి, శివరాత్రి ఒకే రోజు రావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నవగ్రహ పూజలు కూడా చేశారు. ఇంజేడు గ్రామంలో వెలిసిన శివాలయంలో ఆలయ చైర్మన్ హరిచంద్ర నాగిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. అర్చకులు అనంతయ్య, రమణయ్య, సుధాకర్ శర్మ, లక్ష్మణస్వామి, కమలేష్ శర్మ, భాస్కరశర్మ, రవికుమార్ శర్మ, మోహనకృష్ణల ఆధ్వర్యంలో ఆయా ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : మహ శివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని శనివారం మున్సిపాలిటీ పరిధిలోని, మండలంలోని శివాలయాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. 12 పుష్కరాలకు వచ్చే శివరాత్రి పర్వదినం ఎంతో ప్రాచుర్యాన్ని సంతరించుకుంది. శనివారం వేకువ జామునే భక్తులు శివాలయాలకు వెళ్లి పరమశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు శివునికి మహా రుద్రాభిషేకలు, పుష్పాభిషేకాలు, క్షీరాభిషేకాలు, జలాభిషేకాలు నిర్వహించారు. మండలంలోని రామతీర్థం పుట్టాలమ్మ క్షేత్రంలో శ్రీవల్లి, దేవసేన సహిత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. పరశురామ లింగేశ్వర స్వామికి అర్చకులు మహా రుద్రాభిషేకాలు నిర్వహించారు. పార్వతి దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని కాచింతల క్షేత్రంలో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వరున్ని, అన్నపూర్ణా దేవి అమ్మవార్లను, అలాగే పట్టణంలోని అమృత లింగేశ్వర స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. శివాలయంలో బ్రహ్మకుమారి సంస్థ వారు భారతదేశంలో ఉన్న 12జ్యోతిర్లింగాలు ఏర్పాటు చేశారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. స్వామి దర్శనానంతరం నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

విశాలాంధ్ర – పాములపాడు : శివరాత్రి పండుగ పురస్కరించుకుని మండలంలో అతి పురాతనమైన నందీశ్రర ఆలయాని శనివారం భక్తులు పోటెత్తారు, ఈ ఆలయం కంబాలపల్లె,ఇస్కాల గ్రామాల మధ్య ఉన్న సంగమేశ్వంలో కలిసే సప్త నదులలో ఒకటైన భవనాసి ఒడ్డున వెలిసింది, సంగమేశ్వరంలో కలిసే సప్త నదులలో ఆరు నదులు పడమర నుండి తూర్పుకు ప్రవహించి సంగమేశ్వరం దగ్గర కృష్ణానదిలో కలుస్తాయి. భవనాశి నది మాత్రం తూర్పున నల్లమల్ల కొండల్లో పుట్టి పడమరకు ప్రవహించే సంగమేశ్వరం దగ్గర కృష్ణానదిలో కలుస్తున్నది అందువల్ల అతిపవిత్రంగా భావిస్తారు భవ అంటే పాపములు అనీ నాశి అంటే పాములు నాశనం చేసేదని అందువల్ల భవనాశ నదిలో స్నానమాచరించి నందీశ్వరునికి పూజల చేసి తమ మొక్కులు తీర్చుకుంటారు, చుట్టుపక్కల గ్రామాల నుంచి కాకుండా నంద్యాల కర్నూలు జిల్లాలలోని గ్రామాల నుంచి భక్తులు దర్శించుకున్నారు వైసిపి నాయకులు జూటూరు మధుసూదన్ నందీశ్వరునికి పూజలు చేసి మొక్కుతీర్చుకున్నారు, భక్తులకు అన్నదాన కార్యక్రమాలు మజ్జిగ, మంచినీరు దాతలు ఏర్పాటు చేశారు, రాత్రికి జాగరణ సందర్భంగా భజనలు, డ్రామాలు ఇస్కాల దేవాలయ కమిటీ ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 19, ఫిబ్రవరి 2023

ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకుని మల్లన్న దర్శనార్థమై వచ్చే సామాన్య భక్తులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకోవాలని దేవస్థానం అధికారులను కలెక్టర్ సూచించారు. శనివారం గంగాధర మండపం వద్ద నుండి జిల్లా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్‌తో పాటు జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి,దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఎస్.లవన్నలతో కలిసి నడుచుకుంటూ శ్రీకృష్ణ దేవరాయ గోపురం వద్ద మెడికల్ క్యాంపును సందర్శించి వైద్యసిబ్బందితో వివరాలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం క్యూలైన్లలోని భక్తులతో కలెక్టర్ సంభాషి స్తూ ఏర్పాట్లపై ఆరా తీయగా క్యూలైన్లలో కొన్నిచోట్ల మంచినీటి సరఫరా కొరత ఉన్నట్లుగా భక్తులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా,యుద్ధప్రాతిపదికన క్యూలైన్లలో మంచి నీటి సదుపాయాన్ని కల్పించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణం, బ్రహ్మానందరాయ గోపురం వద్ద భక్తుల కోసం చేసిన క్యూలైన్లను కూడా పరిశీలిస్తూ భక్తులతో ముచ్చటించారు. వారు మాట్లాడుతూ సామాన్య భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామిఅమ్మవార్ల దర్శ నం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని దేవస్థానం అధికారులను సూచించారు. తదుపరి పాగాలంకరణ, శ్రీస్వామి అమ్మవార్ల కల్యాణోత్స వానికి చేస్తున్న ఏర్పాట్లను కూడా వారు పరిశీలించి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి. రామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు నరసింహారెడ్డి లకు తగు సూచనలను జారీ చేశారు.

అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఆర్జెడిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆదోనిటౌన్ : అధికారపార్టీకి కొమ్ముకాస్తూ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా బల పరిచిన అభ్యర్థులకు ప్రచారం చేస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడిన ప్రభుత్వ విద్యాశాఖ అధికారి, కడప ఆర్జెడి ప్రతాప్ రెడ్డిను విధుల నుంచి తొలగించి శాఖ పరమైన చర్యలు తీసుకో వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఏఐవైఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పశ్చిమ రాయల సీమ నియోజక వర్గలలో కడప, అనంతపురం,కర్నూలు ఉమ్మడి జిల్లాల అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత సీఎం. జగన్మోహన్‌రెడ్డ, ఆర్జెడి ప్రతాపరెడ్డిపై పెట్టారని గెలిపిస్తే హిందూపురం పార్లమెంట్ సీటు ఆఫర్ ఇచ్చినట్లు ఆరోపించారు.దీంతో ఆర్జెడి ప్రతాపరెడ్డి అధికారపార్టీ అభ్యర్థులను గెలిపించడానికి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ హెచ్‌ఎం, ఎంఈఓ లతో అనధికారికంగా రహస్యసమావేశాలు, విందుపార్టీలు నిర్వహిస్తూ, ఉపాధ్యాయులను ప్రలోభాలకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అభ్యర్థుల విజయానికి ప్రచారం చేయాలనేమోజు ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేసి వైసిపి అభ్యర్థుల విజయానికి ప్రచారం చేయవచ్చన్నారు. ఆర్జెడిగా పని చేస్తూ అధికార పార్టీ అభ్యర్థుల విజయానికి పనిచేయడం ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడ మేనని, ఇలాంటి అధికారుల కారణంగా సమాజానికి, వ్యవస్థకు నష్టం జరుగుతుందని తక్షణమే ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకొని ఉద్యోగం నుండి తొలగించాలని పైస్థాయి అధికారులను కోరారు. ఆదోని జ్యోతిర్మయి డిగ్రీ కాలేజీలో,ఆదోని డివిజనల్ స్థాయి హెచ్‌ఎం, ఎంఈఓల సమావేశం నిర్వహించి అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఉంటే, ప్రభుత్వ అధికారులు ఎన్నికల ప్రచారం నిర్వహించడం ఏమిటని నిరసన తెలిపినందుకు నిరసనలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి జి.రంగన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, షాబీర్ భాష, విజయేంద్రతో పాటు మరో 5మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, అక్రమ కేసులను ఎత్తి వేసి ప్రజాస్వామ్యా న్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్.సుదర్శన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె.లక్ష్మిరెడ్డి,సీపీఐ జిల్లాసమితి సభ్యులు వీరేష్,మండల సహాయ కార్యదర్శి నర్సప్ప,మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ సారాను అరికట్టండి

విశాలాంధ్ర-హొళగుంద : మండలంలోని గజ్జిహళ్లి వందవాగాలిలో అక్రమ సారా వ్యాపారం జోరు గ సాగుతుందని సిపిఐ మండల కార్యదర్శి కాళ్లప్పాచారి శనివారం ఆరోపించారు. రోజు అక్రమ అక్రమ సారాన్ని కర్ణాటక రాష్ట్రం నుండి కొందరు అక్రమంగా సారానుతరలిస్తున్నారని వాపోయారు.కర్ణాటక అక్రమ సారా వ్యాపారంతో ప్రజలు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా ఆరోగ్యం కూడా దెబ్బ తినిందని వాపోయారు. కర్ణాటక అక్రమ సారా గ్రామంలో రాకుండా సంబంధిత అధి కారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి కాళ్లపాచారి విజ్ఞప్తి చేశారు కర్ణాటక మధ్యాన్ని సేవించి ప్రజలు ఆర్థికంగా చిక్కిపోయారని ఆవేదన చెందారు.

మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో వెలసిన మల్లికార్జునస్వామికి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి బసవరాజు స్వామివారికి ఆకుపూజ, జలాభిషేకము, కుంకుమార్చన, పంచామృతాభిషేకం వంటి ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యములు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.

నేడు సిద్ధలింగేశ్వర స్వామి రథోత్సవం

విశాలాంధ్ర -హొళగుంద : మండలంలోని ముద్దట మాగిలో ఆదివారం సిద్ధి లింగేశ్వరస్వామి రథోత్సవం సాయంత్రం 6 గంటలకు జరుగుతుందని సీనియర్ టీడిపి నాయకుడు తిమ్మారెడ్డి తెలిపారు. ప్రత్యేక పూజలు చేసి రతాన్ని పురవీధుల గుండా ఊరేగిస్తారని అన్నారు. రథోత్సవానికి ఆలూరు నియోజకవర్గం టీడిపి ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ హాజరవుతారని అన్నారు రథోత్సవానికి భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి కృష్ణార్జున యుద్ధం కన్నడ బయలు నాటక ప్రదర్శన జరుగుతుందని తిమ్మారెడ్డి యాదవ్ తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని పలు రహదారుల్లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందినట్లు ఎస్సై శరత్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆళ్లగడ్డ వైపు నుండి నంద్యాలకు వెళుతున్న ఆటోను వెనుక వైపు నుండి కారు ఢీకొనడంతో లక్ష్మీదేవి 55 అను మహిళ మృతి చెందగా, కృష్ణుడు, మహబూబ్ బాషా, పీరమ్మ, ఖాదర్ భాషా, వలీ భాష,తదితరులు గాయపడినట్లు తెలిపారు. నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి పై పచ్చర్ల సమీపంలో వేప చెట్టుకు సిమెంట్ లారీ ఢీకొనడం తో సేసన్న53 అను వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. శిరివెళ్ల పోలీసులు సహాయక చర్యలు నిర్వహించి చత్రగాత్రులను నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మృతదేహాలను పంచనామా నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి పట్టణం గుండా సాగే 40వ జాతీయ రహదారిపై శనివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన షర్ఫుద్దీన్(29) అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ప్రొద్దుటూరు కూరగాయల మండిలో పని చేస్తున్న షర్ఫుద్దీన్ కూరగాయల నిమిత్తం మాట్లాడేందుకు శిరువెళ్ళకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి బుల్లెట్ ఏపీ 39ఎండబ్ల్యూ 3227వాహనంలో వెలుతుండగా స్థానిక జాతీయ రహదారిపై గల చాగలమ్మ వంక సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది.దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసు కున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరుపై విచారణ చేపట్టారు.

డాక్యుమెంట్ పోయినది

ఆదోని పట్టణానికి చెందిన బండారి ఆదిత్య కుమార్ S/o బి. శ్రీనివాసులు R/o H.No.1/541/135 APHB కాలనీ ఆదోని బండారి ఆదిత్యకుమార్‌కు సంబంధించిన రిజిస్టర్ ఓరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంట్ పోయినది. ఈ డాక్యుమెంట్ నెం: 475/1998. రిజిస్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెంబర్ 4060/2002 సంబంధించిన డాక్యుమెంట్ 23/1/2023 తేది ఇంటి దగ్గర నుంచి బైకుపై వెళ్లే మార్గంలో ఆర్ట్ కాలేజ్ బస్ స్టాప్ దగ్గరలో పడిపోయినది. ఈ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరని కోరుచున్నాము.
సెల్: 7075448648

సాగు నీటి కోసం పార్టీలకతీతంగా పోరాటం చేసి రైతును బతికించుకుందాం

విశాలాంధ్ర - కౌతాళం : సాగు నీటి కోసం పార్టీలకతీతంగా పోరాటం చేసి రైతును బతికించు కుందామని రాయలసీమ పరిరక్షణ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు సాయి బాబా, టిప్పు సుల్తాన్, షేక్షావలి, ఉమ్మి సలీం, పిలుపునిచ్చారు. శని వారం మండల కేంద్ర మైన కౌతాళంలోని ప్రతిభ హై స్కూల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటకలోని తుంగభద్ర ప్రాజెక్ట్ ప్రాజెక్టుపై అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడంచాలా విచారకరమన్నారు. ఈ ప్రాజెక్టు వలన ఆంధ్ర ప్రాంతంలోని కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలతో పాటు తెలంగాణ ప్రాంతంలో సాగు మరియు తాగునీటి సమస్య ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలోని రైతులు ఆదోని డివిజన్లో సుమారు14 మంది రైతులు, రైతు కూలీలు వలసలు పోతున్నారని అన్నారు. అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా ప్రభుత్వాల పనితీరు మారిందన్నారు. చెంతనే తుంగభద్ర నది ఉన్న వాటిని ఉపయోగించుకోవడంలో ఏ ప్రభుత్వము పోవడం బాధాకరమన్నారు. వ్యవసాయానికి ప్రధాన సహాయకారిగా ఉన్న ఎల్ఎల్సి కాలువ అప్పర్ బద్రా ప్రాజెక్టు తో ప్రమాదంలో పడిందన్నారు. సాగునీరు లేకుంటే ఈ ప్రాంతంలో రైతు పంటలు పండించడం కావడంతో ప్రాంతాలు వదిలి పట్టణాలకు తరలిపోవడం జరుగుతుందని విచారం వ్యక్తం చేశారు. తుంగ భద్ర ప్రాజెక్టు ద్వారా హెచ్ ఎల్ సి, ఎల్ ఎల్ సి, కేసీ కెనాల్, ఆర్డీఎస్ కుడి కాలువ ద్వారా వేలాది ఎకరాల కు సాగునీరు, లక్షలాది మంది ప్రజలకు తాగునీరు అందిస్తుం దన్నారు. అయితే అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణంతో ఆంధ్ర ప్రాంతంలోని సాగు, మరియు తాగునీటి సరఫరా చేయడం సమస్య ఉత్పన్నమ వుతుంద న్నారు. ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం 16,500కోట్ల రూపాయలు మంజూరు చేయడం, మొదటి విడతగా 5300 కోట్లు విడుదల చేయడం విచారకరమన్నారు. ఆంధ్ర ప్రాంతంలోని పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి సంవత్సరాలు గడుస్తున్న విధులు విడుదల చేయడంలో జాప్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. అలాగే రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్న, ప్రతిపాదించిన మంజూరు చేయడం నిధుల విడుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం పక్షపాత వైఖరి అవలంబించడం బాధాకరమన్నారు. అందు కోసం రైతులు, ప్రజలు, విద్యార్థులు, విద్యావంతులు, పార్టీలకతీతంగా నాయకులు పోరాటం చేసి సాగు,తాగు నీటిని సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈనెల 25వ తేదీ నుండి తుంగభద్ర నది తీర ప్రాంతం నుండి పాదయాత్ర చేపట్టామని కోస్గి, పెద్దకడుబూరు, మంత్రాలయం మండలాల మీదుగా ఆదోనికి చేరుకుంటుం దని ఈ పాదయాత్రలో రైతులు, ప్రజలు పెద్దయత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

హొళగుందలో సీఐ పల్లె నిద్ర

విశాలాంధ్ర-హొళగుంద : హొళగుంద సీఐ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమం జరిగింది సిఐ ఈశ్వరయ్య, ఎస్ఐ అబ్దుల్ జహీర్ గ్రామంలో రాత్రి వీధుల్లో తిరిగారు, ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ప్రజా సమస్యలు ఉంటే నేరుగా తమకు సమా చారం అందిస్తే చర్యలు తీసుకుంటామని సిఐ ఈశ్వరయ్య పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి గొడవలు ఘర్షణలకు దిగకుండా ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అల్లర్లకు పాల్పడితే పోలీస్ చర్యలు తప్పవని హెచ్చరించారు. పల్లెనిద్రకార్యక్రమంలో ఎస్సై అబ్దుల్ జహీర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైవిరావు మృతి కార్మిక ఉద్యమానికి తీరని లోటు

విశాలాంధ్ర - కర్నూలు : ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏఐటియుసి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కామ్రేడ్, వై.వి. రావు గుండెపోటుతో మృతి చెందడం కార్మిక వర్గానికి, వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామ్రేడ్ వైవిరావు ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని, ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందిస్తూ కార్మిక ఉద్యమానికి అండగా ఉన్నారని అలాంటి నాయకుడు ఆకస్మికంగా మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. ఆయన మృతికి ఘనంగా నివాళులర్పిద్దాం.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో 8లక్షల మంది హాజరు

విశాలాంధ్ర - శ్రీశైలం : ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీమల్లికార్జున స్వామి వారు, అష్టాదశశక్తి పీఠాలలో ఒకరైన శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారు కలిసివెలిసిన శ్రీశైలమహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఈ నెల 11నుండి 17వ తేదీ వరకు ఐదున్నర లక్షల మంది, మహాశివరాత్రి పర్వదినమైన శనివారం రోజు దాదాపు రెండున్నర లక్షల మంది భక్తులు హాజరై శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించు కున్నారు. జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ ఆధ్వర్యములో 12 జోన్లుగా విభజించిన శ్రీశైలం క్షేత్రంలో జిల్లా ఉన్నతాధికారులను నియమించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా పారిశుధ్యం, త్రాగునీరు, పార్కింగ్ ప్రదేశా లు, భక్తుల ఉచిత దర్శన క్యూలైన్లు, లడ్డు ప్రసాద కౌంటర్లు, పార్కింగ్ ప్రదేశాలు శివదీక్షా శిబిరాలు, ఉద్యానవనాలు తదితర ముఖ్య ప్రదేశాలలో చలువపందిర్లు ఏర్పాటు చేశారు. కాలినడకన వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దారిపొడవునా వైద్యశిబిరాలు, మంచినీటిసౌకర్యాలు ఏర్పాటు చేశారు. శివరాత్రి బ్రహ్మోత్స వాలకు హాజరైన భక్తుల నుంచి 49ఫిర్యాదులు కమాండ్ కంట్రోల్ రూమ్ వచ్చయాని, వీటన్నింటనీ యుద్ధప్రాతిపదికన సంబంధిత అధికారులకు చేరవేసి ఫిర్యాదు దారుల సమస్యలను పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ తెలిపారు. ఇందులో ప్రధానంగా ఈ నెల 17వ తేదీ షంషాబాద్ నుండి ఇంట్లో చెప్పకుండా వచ్చిన రాజేశ్వరి అనే అమ్మాయి నందిసర్కిల్, బస్టాండ్ సమీపంలో ఆకతాయి వ్యక్తులు పరిహసిస్తున్నట్లులి లికంట్రో ల్ రూమ్‌కు సమాచారం అందించగా వెంటనే పోలీసులకు సమాచారమిచ్చి వివరాలు తెలుసుకుని వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి తదుపరి 6 గంటల అనంతరం వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. శనివారం ఉషశ్రీ అనే అమ్మాయి తప్పిపోయినట్లు వారి తల్లిదండ్రుల నుండి ఫిర్యాదు రాగానే పోలీసులకులి లిసమాచారం అంది ంచి వివరాలు తెలుసుకుని వెంటనే అమ్మాయి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. పారిశుద్ధ్యానికి సంబంధించి చండీశ్వర సదన్‌లోని చిల్డ్రన్ పార్కు, నందిసర్కిల్ బస్టాండ్ సమీపంలో మరియు సాక్షిగణపతి ఆలయం వద్ద పారిశుద్ధ్య చర్యలు చేపట్టవలసినదిగా కంట్రలో రూమ్‌కు సమా చారం అందగానే సంబంధిత జోనల్ అధికారులకు సమాచారం అందించి వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం జరిగింది.శనివారం అన్నప్రసాద వితరణ క్యూలైన్‌లో రంగన్న అనే వ్యక్తికి పక్షపాతం సోకగా వెంటనే సమీప వైద్యశిబిరంలో చికిత్స లు నిర్వహించి అంబులెన్స్ రాగానే 15నిమిషాలలో ఆసుప్రతిలో చేర్పించ్డం జరిగింది. 17వ తేదీ రాత్రి 11.21 గంటలకు చస్ట్ పెయిన్‌తో మహిళ కమాండ్ కంట్రోల్ రూముకు ఫోన్ చేయగా తక్షణమే దేవస్థాన ఆసుప్రతికి తరలించి వైద్య చికిత్స లు నిర్వహించండం జరిగింది. దీంతో పాటు హెల్ప్ లైన్ అయిన ఆర్‌డిఓ. మీడియా, ఫైర్, ఏపీ.ఎస్.పి. డీసిఎల్ పాయింట్లకు ఫోన్ చేసి స్టేటస్ తెలుసుకుని సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి యుద్ధప్రాతిపది కన చర్యలు తీసుకోవడం జరిగింది. నంద్యాల జిల్లా పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు నుండి శ్రీశైల దేవస్థానం వరకు 13చోట్ల వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్సా కేంద్రాలులి లినిర్వహించి వైద్యసేవ లను అందించారు. శ్రీశైలక్షేత్ర పరిధిలో 12చోట్ల తాత్కాలిక అత్యవసర ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు 30పడకల ఆసుప్రతి ఏర్పాటు చేసిలి లివైద్య సదుపాయాలు కల్పించారు. దేవస్థాన వైద్య శాలలో3షిఫ్టులలో నిపుణులైన వైద్యబృందంచే చికిత్సలు అందిం చడం జరిగింది. భక్తులకు అత్యవసర సేవలు అందించడం కోసం ఎనిమిది 108వాహనాలు, అవసరమైన వారికి ఈసిజీ పరీక్షలు కూడా చేశారు.ఇప్పటి వరకు ప్రథమచికిత్సా కేంద్రాలు, ప్రత్యేక ఆసుపత్రుల ద్వారా 57,463 మంది భక్తులకు చికిత్సలు నిర్వహి ంచారు. 263మందిని ఆసుపత్రిలో చేర్చుకుని మెరుగైన చికిత్సలు అందిం చారు. 19మంది రోగులకు మెరుగైన వైద్యం కోసం పైస్థాయి ఆసుపత్రులకు తరలించారు.16మందికి ఈసిజీ పరీక్షలు, 532 మందికి చక్కెరవ్యాధి పరీక్షలు నిర్వహించారు. క్షేత్రపరిధిలోని అన్ని ప్రాంతాలలో దాదాపు వెయ్యి మందికి పైగా పారిశుద్ధ్య కార్మికులతో మూడు షిఫ్టులలో నిరంత రాయంగా పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. మంచినీటి కొరత లేకుండా ఎప్పటిక ప్పుడు ట్యాంకర్లతో నీటి సరఫరా చేశారు. మహాశివరాత్రి ఉత్సవాలలో జిల్లా యంత్రాంగం, దేవస్థానం అధికారులు పరస్పర సహాయారంతో నిరంతరంగా అప్పగించిన విధులను నిర్వహించి బ్రహ్మోత్సవాలను చేశామని కలెక్టర్ వెల్లడించారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర-వెల్దుర్తి : కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రహ్మగుండ క్షేత్రంలోని శనివారం వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు భక్తులతో కితకితలు ఆడింది కోనేరులో మహిళలు భక్తులు స్నానాలు ఆచరించి శివపార్వతులను దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులకు దాతలు అన్నదాన కార్యక్రమాలను చేపట్టారని ఈవో హనుమంతు రావు ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మన పెద్దిరెడ్డి లో తెలిపారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగానే సీఐ యుగంధర్ ఎస్సై చంద్రశేఖర్ రెడ్డిలు గట్టి బంధ బస్సును ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర - హొళగుంద : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం నేరణికి దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారికి భక్తులు 101 నీటి బిందెలతో గిరి పైకి వెళ్లి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. వచ్చిన భక్తులకు దేవరగట్టు మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మ నూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. హొళగుందా సిద్దేశ్వర స్వామి భోగేశ్వర స్వామి దక్షిణామూర్తి స్వామి పేటీ బసవన్న స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహాశివరాత్రి జాగరణ సందర్భంగా రాత్రి భజన కీర్తన సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి భక్తులు ఉపవాస దీక్షలను పాటించారు. కొండమీద వెలసిన సిద్ధప్ప తాతకు భక్తులు మేళతాళాలతో వెళ్లి ఘనంగా పూజలు జరిపారు. ఆయా దేవాలయాల కమిటీ నిర్వాహ కులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా పాయా సం గుగ్గళ్ళు తీపి పదార్థాలను నిర్వాహకులు పంపిణీ చేశారు. సిద్దేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాజా పంపను కూడా ఆధ్వర్యంలో మాస శివరాత్రి పూజలు ఘనంగా జరిగాయి. ఎల్లార్తి షేక్షావలి శేషావలి సాయిబన్నా దాదా చినిగి వలి సాబ్ దర్గాలలో భక్తులు రాత్రి భజనలు చేశారు. భక్తులతో దర్గాలు కిటకిటలాడాయి శివనామ స్మరణంతో శివాలయాలు మారుమోగాయి.

విశాలాంధ్ర - సి.బెళగల్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిశనివారం శివాలయాల్లో భక్తులు తెల్లవారుజాముననే ఆలయాలకు వెళ్లి పూజ నిర్వహించారు. మండల కేంద్రమైన సి.బెళగల్ లో ని శివాలయంలో మహాశివరాత్రి మరియు శని త్రయోదశి ఒకటే రోజు రావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణాన్ని భక్తుల అందరి సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పిల్లలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : పట్టణంలోని అల్కూరి మఠం మహర్షి విజయ్ కుమార్ నివాసంలో మహాశివరాత్రి ని పురస్కరించుకొని హస్టలింగ పూజా కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథులుగా కల్లుమట్టం పీఠాధిపతి గురుశిద్ధ దేవర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల తొమ్మిది నుంచి 13వరకు శ్రీశైలం మహా పాదయాత్ర చేపట్టిన భక్తులకు అన్నదాన కార్యక్రమం పట్ల అల్కూరి మఠం మహర్షి విజయ్ కుమార్ ను పీఠాధిపతి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా కుటుంబ సమేతంగా పీఠాధిపతిని పూల మాలతోతన నివాసంలోకి ఘనంగా స్వాగతం పలికారు.గురునాథయ్య, విశ్వతేజ స్వామి,వీర సిద్దేశ్వర స్వామి, గిరిజావాణి పలువురు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - దేవనకొండ : మండలంలో శివరాత్రి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. ఆలయాలలో ఉదయం నుండి పూజలు, అభిషే కాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు భక్తులకు పంపిణి చేశారు. పండుగ సందర్భంగా ఆలయాలను విద్యుత్‌కాంతులతో ముస్తాబు చేయడం జరిగింది. శివనామస్మర్ణంతో దేవాలయలు మారుమ్రెగాయి.

భక్తులకు అల్పాహారం పంపిణీ - విశాలాంధ్ర-డోన్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తబుగ్గ రామలింగేశ్వర స్వామి ప్రాంగణంలో భక్తులకు ఆల్పాహారం పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన పలువురు వ్యక్తులు ప్రతి సంవత్సరము ఆల్పాహారం అందజేస్తున్నారు. అందులో భాగంగా శని వారం ఎంపిపి రాజశేఖర్ రెడ్డి, వైస్ మున్సిపాలిటీ చైర్మన్ కొట్రికే హరికిషన్ ఆల్పాహరం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి జాగరణ సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల నుంచి ప్రజలు ఇక్కడికి వస్తుంటారన్నారు. ఇక్కడే ఉంటూ జాగారణ చేస్తారన్నారు. అలాంటి వారి కోసం అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమానికి దాతల ముందుగా వచ్చి సహకరించడం సంతోష కరమన్నారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ సేనా రెడ్డి,ఎద్దుపెంట కృష్ణారెడ్డి,బాలిరెడ్డి, బొబ్బల శివ రామిరెడ్డి, జయచంద్ర రెడ్డి, మహేశ్వర రెడ్డి, రమణా రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.